


***సీతాలు ఇంత బరితెగిస్తుందా? సిగ్గూ ఎగ్గూ విడిచి ఇంత అపవాదును ప్రచారం చేస్తుందా? ఈ నీలి వార్త*** విన్నప్పటినుండీ నా మనసే ఇంతగా కలవరపడి పోతుంటే, ఇహ ఆడది, రాజ్యలక్ష్మి అంతగా తల్లడిల్లి పోయిందంటే పోదూ మరి! ఏ పని చేయాలన్నా, ఎటు పోవాలన్నా మనసు మనసులో లేదు. నరనరాన్నీ గుంజి విదుస్తున్న ఏదో అశాంతి; మరేదో తపన. సీతాల్ని తక్షణం కల్సుకోవాలి. ఇటువంటి అసం దర్భపు ప్రేలాపనలు మరెప్పుడూ ఆడొద్దని చివాట్లేయాలి. పరువుగల బ్రతుకు బ్రతకమని హెచ్చరించాలి. మనసులో ఎంత సమరం జరుగుతున్నా కాళ్ళు మాత్రం సీతాలు హోటల్ వైపే వెళ్లాయి. హోటల్లో సీతాలు లేదు. ఎటు వెళ్లి వుంటుందో!

రాజ్యలక్ష్మి నాకు అర్థాంగే కాదు. అన్ని విధాలా నన్నర్థం చేసుకొన్న వ్యక్తి. ఏనాడూ నా ప్రవర్తనను వేలెట్టి చూపెట్టని మనిషి. అటువంటి రాజ్యలక్ష్మి ఉదయం లేవగానే ఇంత రాద్ధాంతం చేసిందంటే చేయదూ మరి; ఇదేమైనా సామాన్య విషయమా? సరిపెట్టుకొనేడానికి. ఇంత కాలంబట్టీ నేను పెంచుకొంటూ వచ్చిన పరపతినీ, వ్యక్తిత్వాన్నీ సమూలంగా పెరికివేసే విష ప్రచారమేగదా ఇది. సీతా లెందుకింత తెగబడిందో? నాకూ రాజ్యలక్ష్మికీ మధ్య మనస్పర్థలు పెంచి ఆమె సాధించదల్చిందేమిటో? మనసంతా అల్లకల్లోలమైపోతున్నది. గంట గడిచింది. సీతా లింకా రాలేదు. ఇంటికి వెళ్దామంటే హృదయంలో ఏదో శంక. రాజ్యలక్ష్మి మళ్లీ ఏ ఉపద్రవాన్ని తెచ్చిపెడుతుందో? ఏమి వాదాన్ని పెంచి పెద్దచేస్తుందో? నిప్పు లేకుండానే పొగ. ఏనాడో చదివిన షేక్స్పియర్ "మచ్ ఎ డో ఎబౌట్ నథింగ్" నాటకం గుర్తుకొచ్చి పేలవంగా నవ్వుకొన్నాను.

"కావాలంటే పదో పరకో ఇచ్చి సాయం చేయండి. లేనిపోని బరువూ బాధ్యతలు మీ కెందుకు?" అంటూ సీతాలుకు నేను మాట ఇచ్చిన రోజున కరాఖండిగా సలహా ఇచ్చింది రాజ్యలక్ష్మి. ముందు చూపుతో ఆమె చెప్పినా, ఆ సలహాను నేను త్రోసి రాజన్నాను. ఆనాడు పొలంపుట్రా సర్వం అమ్ముకొని, ఆ పల్లెటూరి నుండి పట్నం వస్తున్నప్పుడు సీతాలు దీనంగా వచ్చి "బాబుగారూ! ఈడ నాకేటి మిగిలినాది. నేనూ మీతోపాటే వత్తా. ఏదో పని పాటా చేసికొనేదుంటే నా పొట్ట గడిచిపోద్ది. ఆదు లేనిచోట వుండాలంటే మనసంతా గుబులు గుబులై పోతుండాది. కాదనక నాగ్గూడా కాత్త ఆదరువు ఆడనే చూపెట్టండి బాబుగారూ" అంటూ అదే పనిగా బ్రతిమలాడింది. కాదనలేకపోయాను. ఆ కారణంగానే మాతోపాటే సీతాలుగూడా యిక్కడ కొచ్చింది. దాని మామకు ఆ పల్లెటూర్లోనే ఓ చిన్న హోటలుండేది. కొంతకాలం రద్దీగానే సాగి ఆ హోటల్ ఎందువల్లనో మూతపడింది. ఆ తర్వాత దాని మామ ఎటు పోయినాడో ఆచూకీ లేదు ఒంటరి ఆడది. పలుకరించే దిక్కులేని పల్లె. పైగా యింతకాలం మా ఇంటిని కనిపెట్టుకొని వున్న మనిషి. నాకు సానుభూతీ, అంతకు మించిన బాధా కల్గింది. అందుకే వచ్చి మాతోపాటే ఉండమన్నాను.

అటూ యిటూ అనవసరమైన తిరుగుడు తిరిగి, ఇంటికి వస్తూ వస్తూ తిరిగి సీతాలు హోటల్‌కేసి చూశాను. సీతాలింకా వచ్చినట్లు లేదు. హోటల్‌కు అవైపూ, యీవైపూ ఆగిన లారీలను, రిక్షాలను చూస్తే సీతాలు హోటల్ మంచి పరపతిలోనే వుందనిపించింది. ఉండి ఉండి సీతాలీ ప్రచారం ఎందుకు చేసిందో? అది చేసిందా లేక యిది కట్టు కథా? ఎటూ నిర్ధారించుకోలేక ఒక నిట్టూర్పు విడిచాను.

"ఏటనుకొన్నావురా ఎదవనాయాలా; నానంటే ఎవరనుకొన్నావురా! బాబుగారి నీడలోనే గాదురా; నేను ఆరి మడిసినే; కబడ్దార్! మక్కెలిరగతన్ని

ఎన్. — హైదరాబాదు

తల్లి ప్రేమకు సాటి మరొకటి లేదు ంటారు మరి భార్య ప్రేమకు సాటి ?

★ మరొకటి లేదు —

బి. ఎస్. — కాకినాడ

అనుమానం నన్ను కదలనీయదు ఏమో హౌతుందోనన్న పిరికితనంతో అడుగు ముందుకు య్యలేకపోతున్నాను.

★ అనుమానం వస్తే —ఆగాలి. కాని ఆగిపో గాడదు.

. యు. ఆర్. ఎమ్. — ఘజియాబాద్

రామలక్ష్మిగారూ, తమరు ప్రశ్నలకు జవాబులు ో తెలివిగా యిస్తున్నాను అనుకొంటున్నారని 'యొక్క ఉద్దేశ్యము. అది పొరపాటు.

★ ఏది ? నీయొక్క యుద్దేశ్యమా ? 'యొక్క తెలివిగా యిస్తున్నాననుకొంటున్న మ్మకమా ? !

వి. ఆర్. — పెదఓగిరాల

మగవాడు బయట చెయ్యవలసిన వ్యవహారాలను 'నే నిర్వహిస్తూ తన మగవాడికి సంఘంలో 'రవంలేకుండా చేసి మహిళామండలి, క్లబ్బులంటూ వ్వలవిడిగా తిరిగే ఆడదంటే నాకు భలే ఒళ్ళు ంట, పరమ అసహ్యం. మీరేమంటారు ?

## ప్రశ్నావళి - కె. రామలక్ష్మి

★ వాళ్ళ జోలికి పోవద్దంటాను.

యు. ఏ. ఆర్. — జార్సుగుడ

బతికేది చిన్న బ్రతుకైనా చెప్పేది చాలా గొప్పగా చెప్పుకుంటారు. ఇంతకీ మీ ఆడజాతే ఇంతా?

★ చిత్రం. పూర్వంలో ధనవంతులని తెలియ డానికి అన్నంతిని పారేసిన ఎంగిలాకులకి ఆముదం రాసి అవతల వేసేవారట. 'అబ్బ! ఎంతెంత నెయ్యి వేసుకు తిన్నారో' అనుకుందుకు. ఊహల్లో గొప్పగా బ్రతకాలన్న వాంఛ తప్పులేదుగాని అది ఒక్క ఆడ జాతికే అనుకోడం తప్పు. చిరుగుల చొక్కా కప్ప డానికి ఎరువు కోటు వేసుకునే మగవాళ్ళు లేరా ?

వి. ఎన్. — వాసాపురం

అసూయా ద్వేషాలకు మారుపేరు స్త్రీ అన్నారు పెద్దలు. మీ జవాబులు చదువుతున్నప్పుడు ఆ వాక్యం మీపట్ల నూటికి నూరుపాళ్ళు వర్తి స్తుందనిపిస్తూంది

★ పోనీయండి. పెద్దలన్న మాట కొక్క దాన్నేనా - ఉదాహరణగా నిలచేను ! చాలా గర్వంగా వుంది.

ఎస్. హెచ్. బి. — గూడూరు

కేవలం వాళ్ళ యిళ్ళలో విందులకు, విలాసా లకు వీలుకాక మహిళామండలులు ఏర్పరచుకుంటారా లేక ప్రజోపకార కార్యక్రమాల కోసమా ?

★ పురుషుల సాంస్కృతిక సంస్థలు, క్లబ్బులు ఎందుకు పని చేస్తున్నాయి ? పుణ్యం పురుషార్థంకోసమేగా ! అలాగే మహిళామండలులూ. వరదాకీ, సామూహిక కార్యక్రమాలు చేపట్టడానికే నని ఎందుకు మీరు అనుకోరు.

డి. ఎల్. ఎన్. — నాయుడుపేట

ఆడదానికి ముఖ్యంగా కావలసినదేమిటి ?

★ జాణతనం.

కె ఎన్ ఆర్. - మరిగిపూడి

స్త్రీ హృదయం అద్దంలాంటి దంటారు. అంటే అర్థం ?

★ అద్దంలా సున్నితమైనది. నిర్లక్ష్యంగా నూటిపోటీ మాటలనేవారు ఆ హృదయం యిట్టే పగులుతుందని గ్రహించలేరూ, గ్రహించాలి అని—

## నిప్పులేని పొగ

స్తాను'' అంటూ శ్రుతిమించిన రసికత్వం గాపెట్టబోయిన ఒక లారీ డ్రైవర్‌మీద విరుచుకు ిందట సీతాలు. ఇక్కడ సీతాలు మాటల్లోని 'బుగార్ని నేనే మా ప్రాకారంలో సీతాలు వేసికొన్న క యింకా వుంది. ''బాబుగారి మడిసినే'' అన్న 'ర్త కార్చిచ్చులా పాకి పాకి రాజ్యలక్ష్మి చెవుల రకూ చేరింది.

''అలుసివ్వొద్దంటే యిచ్చారు. హోటల్ ్డానంటే తలూపారు. ఇప్పుడది అడ్డూ ఆపూ కుండా మాట్లాడుతున్నది. బాబుగారి మడిసినే ి యిప్పుడంటున్నది. రేపు ''నీతోపాటే నేనూ'' ంటూ నా సరసనే చేర్తుంది. దాని హోటల్ ాగతేమోగాని దాని పాక ముందిక్కణ్నుండి తీసే ంచండి'' అని చిందులుత్రొక్కిన రాజ్యలక్ష్మి ాపం గుర్తుకొచ్చి మనసులో ముల్లు పెట్టి డిచినట్లైంది.

సాయంత్రం సీతాల్ని యింటికే పిల్చి విషయ ంతా కనుక్కొని ఒక హెచ్చరిక చేయవచ్చని ంటిముఖం పట్టాను. కోపం వచ్చినపుడు నాలుగు ఘిషాలు పూగిపోతుందిగాని, యితరత్రా ఒట్టి 'శా మనిషి రాజ్యలక్ష్మి. మా యింట్లోనూ, ుట్టుప్రక్కల యిండ్లలోనూ తొలిరోజుల్లో పనీ టా చేసేది సీతాలు నీతి నిజాయితీలు గలదని ురు మెచ్చుకొందిగూడా.

''బాబుగారూ ! మనీది చివర్న ఆ రేకుల డ్డు ఖాళీ అయినాది. అందులోనే నేనూ కాపీ ోటల్ తెరుద్దామని వుంది. రద్దీగూడా మా ిస్తాగానే వుంటాది. మీరూ అవునంటే నాకేటో ండుగా వుంటాది'' నేచూపులు చూస్తూ రోజు అంది సీతాలు.

''హోటల్ నడువుతావా ఒక్కదానివి ?''

''పర్లేదు బాబుగారూ! 'లోగడ అలవా టైందిగా.''

''ఇక్కడ నీవల్లేమవుతుంది ?''

''ఆ హోటల్లో పన్జేసిన యిద్దరు పిల్లలూ యింకా ఈడనే వున్నారు. ఆళ్ళ సాయంతోటే. ''

''నీయిష్టం మాటరాకుండా చూసుకో'' అంటూ నాదగ్గర దాచుకొన్న డబ్బును ఆనాడే సీతాలు కిచ్చివేశాను.

''ఆడ..... హోటల్ పెట్టటమేమిటి ? మీ రంగీకరించటమేమిటి ?'' అని ఆనాడే రాజ్య లక్ష్మి నన్ను నిలదీసింది.

''పోనీలే. అది సవ్యంగా నడిస్తే నాలుగురాళ్ళు వెనకేసుకొంటుంది.''

''దానికి వెనకా ముందూ ఎవరున్నారని ఈ యావ.''

''దాని మామ లేడూ.''

''వాడెప్పుడో దేశంమీదబడి పోయాడుగా.''

''తిరిగి రాడని ఏముంది ?''

''బాగానే వుంది మీ సమర్థింపూ, దాని హోటల్ సంబడం !'' గొణుక్కుంటూ వెళ్ళి పోయింది రాజ్యలక్ష్మి.

గతాన్ని నెమరువేసుకొంటూ అన్యమనస్కంగా గేటు తీసికొని లోనికి అడుగు పెట్టిన నేను, అక్కడి దృశ్యాన్ని చూసి విభ్రాంతి చెంది అట్లాగే నిలబడి పోయాను. క్షణం క్రితం వరకూ అవి పులీ మేకలు. ఇప్పుడు కలిసి కబుర్లాడుకొంటున్నై. కుర్చీలో కూర్చొని వుంది రాజ్యలక్ష్మి. కాళ్ళ దగ్గర సీతాలు. రాజ్యలక్ష్మిలో ఇప్పుడు కాళీ అవతారం లేదు. ప్రసన్నంగానే వుంది ముఖం. ఏమిటో ఈ మిస్టరీ !

''అవునండమ్మగారూ; ఆ చచ్చినోడు మీద చెయ్యి ఏయబోయిండు. రచ్చించుకొనేదానికి వేరే దారి దొరక్క ఆ పాపిట్టి కూత కూసినాను. ఇంత ఆలోచన అపుడు రానేలేదు. దేవుడులాటి బాబుగారి మనసుగూడా బాధ పెట్టానంటే ఏటోలాగుండాది. నన్ను మన్నించండమ్మా.''

''అవునే; ఇట్లా ఎంత కాలం నెగ్గుకురాగల్గు తావ్'' రాజ్యలక్ష్మి ఊరడింపు

సీతాలు సిగ్గుతో తల దించుకోటం స్పష్టంగా చూశాను.

''ఆడొత్తున్నట్లు కబురందిందమ్మగారూ. ఒక వారంనాటికల్లా ఈడకే వత్తాడంట. అంతదనుకనే నాకీ యాతన.''

''ఎవరే; నీ మామా !''

అవునన్నట్లు పారిజాతం చెట్టులా తలూపింది సీతాలు.

ఆ ఇద్దర్లో ఎవరూ నా రాకను గమనించే స్థితిలో లేరు. పొడిగా ఒక దగ్గు దగ్గాను.

''మన్నించండి బాబుగారూ'' మరో మాటకు నాకు అవకాశం ఇవ్వకుండానే తలొంచుకొని పాక వైపు వెళ్ళిపోయింది సీతాలు.

''పాపం అది నీతిగలదేనండీ. ఏదో ఆపదలో వుండి అట్లా చెప్పాల్సొచ్చిందట. మీరూ ఏమీ మనసులో పెట్టుకోకండి. ఇప్పటికే అది చచ్చి సగమైంది ''

ఈయవల్సిన సలహా నిచ్చి రాజ్యలక్ష్మి లోని కెళ్ళిపోయింది.

నేనా మనసులో పెట్టుకొని కాళికా రూపం దాల్చింది ? ఉదయం నుండి నేను పడ్డ అవస్థ గుర్తుకొచ్చి ఒక్క క్షణం అక్కడే కూలబడి పోయాను. ●